www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – I
## TENTH SOCIAL STUDIES MODEL PAPER
## (PAPER - II) (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | PART A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు. జవాబులు (పార్ట్ A & B) రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

| సమయం: 2 గం. | PART – A | గరిష్ఠ మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

**సూచన: కింది నాలుగు ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **4 × 1 = 4**

**1.** వియత్నాంలో రైలు మార్గాలు, కాలువలను ఫ్రెంచివారు ఎందుకు అభివృద్ధి చేశారు?

**2.** మహాత్మాగాంధీలో మీకు నచ్చిన ఏవైనా రెండు లక్షణాలను రాయండి.

**3.** అమెరికా అంతటి బలమైన దేశాన్ని వియత్నాం లాంటి చిన్న దేశం ఎలా ఎదిరించగలిగింది?

**4.** రాచరిక భరణం అనేది ఎవరికి ఇచ్చేవారు?

### సెక్షన్ – II

**సూచన: కింది అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 2 = 10**

**5.** కింది పట్టికను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

| | |
|---|---|
| ముస్లింలీగ్ పార్టీ ఏర్పాటు | 1906 |
| ముస్లింల ఆలోచనల్లో మార్పు | 1937 – 1947 |
| క్విట్ ఇండియా ఉద్యమం | 1942 |

a) 1937 – 1947 మధ్యకాలంలో ముస్లింల ఆలోచనలు ఎందుకు మారాయి?

b) క్విట్ ఇండియా అంటే ఏమిటి?

**6.** మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే ఏం జరుగుతుందని మీరు అభిప్రాయపడుతున్నారు?

**7.** 20వ శతాబ్ద కాలంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలేవి? వాటివల్ల చైనాలో సంభవించిన సామాజిక, ఆర్థిక మార్పుల గురించి రాయండి.

**8.** ఐక్యరాజ్యసమితి ఏర్పాటు అభినందనీయమేనా? మీరు ఎందుకు అభినందించాలనుకుంటున్నారో వివరించండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**9.** కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




(a) జపాన్ నియంత్రలో లేని ఏవైనా రెండు దేశాలను పేర్కొనండి.

(b) జపాన్ నియంత్రణలో ఉండి ఆ దేశానికి దక్షిణాన ఉన్న రెండు ప్రాంతాలను రాయండి.

## సెక్షన్ – III

**సూచనలు: 1) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**2) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) ఉంటుంది.** **4 × 4 = 16**

**10.** కార్మికులు, రైతుల తీవ్ర అసంతృప్తి నుంచి పుట్టిందే రష్యాలోని సోషలిస్టు విప్లవం. ఈ విప్లవం తర్వాత రష్యాలోని కార్మికులు, రైతుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పులు సంభవించాయి? ఈ దిశగా స్టాలిన్ చేసిన కృషిని వివరించండి.

**లేదా**

చరిత్రకారుడైన ఎరిక్ హాబ్స్ బామ్ 20 శతాబ్దాన్ని తీవ్ర **సంచలనాల యుగం** అన్నాడు. అతడు ఎందుకు అలా అన్నాడో వివరించండి.

**11.** ముస్లింమత పాకిస్థాన్ ఏర్పాటు కావడంతో చాలామంది ప్రజల ముందు ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురైంది. కొత్తగా గీసిన సరిహద్దురేఖకు ఒకవైపున ఉన్న హిందువుల్లో అభద్రతాభావం ఏర్పడి వలస వెళ్లడం తప్పనిసరి అయ్యింది. ఈ కొత్త సరిహద్దు రేఖకు ఆవలి వైపున ఉన్న ముస్లింలలో కూడా ఇదే పరిస్థితి.

ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో వ్యాఖ్యానించండి.

**లేదా**

నైజర్ డెల్టాలో 1950లో చమురును కనుక్కున్నారు. ప్రస్తుతం ఇది నైజీరియాకు ముఖ్యమైన వనరు. చమురు బావుల్లో అనేకం బహుళజాతి సంస్థల ఆధీనంలో ఉన్నాయి. ఇవి చమురుని వెలికితీసి తమ లాభాల్లో కొంత శాతాన్ని సైనిక పాలకులతో పంచుకున్నాయి. విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికితీయడం వల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయి.

ప్రశ్న: నైజీరియాలో చమురు వెలికితీయడం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయండి.

www.eenadupratibha.net

**12.** కింది కాలపట్టికను చదివి ప్రశ్నలకు జవాబులివ్వండి.

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యాంగ ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

a) రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

b) U.S.S.R.ను విశదీకరించండి.

c) నాజీలు చేపట్టిన మానవ మారణ హోమంలో యూదులు కాకుండా ఇంకా ఎవరెవరు బలయ్యారు?

d) అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలో ఎప్పుడు చేరింది?

**లేదా**

కింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ఆయుధ పోటీ**




**1880 – 1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగేరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు, లండన్, 1978)**

a) పై కమ్మీ చిత్రం (Bar Graph)లోని సమాచారాన్ని పట్టిక రూపంలోకి మార్చండి. **2 మార్కులు**

b) 1880 నుంచి 1914 వరకు సైనిక ఖర్చును 300% పైగా పెంచుకున్న ఆరు ప్రధాన దేశాల పేర్లు రాయండి. ఒక మార్కు

c) పారిశ్రామికీకరణకు, ఆయుధ పోటీకి ఉన్న సంబంధం ఏమిటి? ఒక మార్కు

www.eenadupratibha.net

**13.** కింది పేరాను చదివి మీకిచ్చిన ప్రపంచ పటంలో పేరాలో పేర్కొన్న దేశాలను గుర్తించండి.

మొదటి ప్రపంచయుద్ధం 1914లో మొదలైంది. తూర్పున జపాను, చైనా నుంచి పడమర అమెరికా వరకు దాదాపు అన్నిదేశాలు దీంట్లో పాల్గొనడంతో అది నిజంగా ప్రపంచ యుద్ధం అయ్యింది. 1918లో జర్మనీ దాని మిత్ర దేశాల ఓటమితో యుద్ధం ముగిసింది.

**లేదా**

కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

1. ప్రపంచంలో అతిపెద్ద దీవుల సముదాయం
2. జపాన్‌లో ఉన్న మహాసముద్రం
3. హౌసా – ఫులాని, యొరుబా, ఈబో జాతులున్న దేశం
4. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఉన్న నగరం

www.eenadupratibha.net
www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **PART – B** మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన:** సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో **A, B, C, D** లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** కిందివాక్యాల్లో ఏవి సరైనవి? ( )

1. రష్యా విప్లవం – 1917
2. వర్సయిల్స్ ఒప్పందం – 1919
3. ఐక్యరాజ్యసమితి ఏర్పాటు – 1945

A) 1, 2 సరైనవి B) 1, 3 సరైనవి C) 2, 3 సరైనవి D) 1, 2, 3 సరైనవి

**15.** ఐక్యరాజ్యసమితి లక్ష్యం కానిది- ( )

A) శాంతిని నెలకొల్పడం
B) మానవ హక్కులను కాపాడటం
C) రెండు కూటములను సమన్వయపరచడం
D) సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం

**16.** కిందివాటిలో సరికానిది ( )

A) చైనా కమ్యూనిస్టు పార్టీ – స్టాలిన్ – చైనా
B) నాజీ పార్టీ – జర్మనీ – హిట్లర్
C) ఫాసిజం – ఇటలీ – ముస్సోలిని
D) బోల్షివిక్కులు – లెనిన్ – రష్యా

**17.** కిందివాటిని జతపరచండి. ( )

1) సన్ – యెట్ – సేన్ ( ) a) పర్యావరణవాది
2) హోచిమిన్ ( ) b) ఆధునిక చైనా నిర్మాత
3) కెన్ సారోవివా ( ) c) లాంగ్‌మార్చ్
4) మావోజెడాంగ్ ( ) d) వియత్నాం

A) 1-a; 2-b; 3-c; 4-d
B) 1-b; 2-d; 3-a; 4-c
C) 1-d; 2-c; 3-a; 4-b
D) 1-d; 2-a; 3-c; 4-b

**18.** 1929 తీవ్ర ఆర్థిక మాంద్యం ఫలితం ( )

A) ధరలు తగ్గాయి
B) కర్మాగారాలు మూతపడ్డాయి
C) ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది
D) అన్నీ

**19.** కిందివాటిలో తప్పుగా ఉన్నదేది? ( )

A) ఎం.ఎ. జిన్నా – ముస్లింలీగ్
B) గాంధీజీ – 1948, జనవరి 30
C) నెహ్రూ – సంస్థానాల విలీనం
D) సుభాష్ చంద్రబోస్ – భారతీయ జాతీయ సైన్యం

**20.** నైజీరియా కింది ఏ దేశానికి వలస రాజ్యంగా ఉండేది? ( )

A) బ్రిటన్ B) ఫ్రాన్స్ C) జర్మనీ D) పోర్చుగల్

**21.** డబ్ల్యూ.హెచ్.వో.ను విస్తరించగా ( )

A) అంతర్జాతీయ కార్మిక సంఘం
B) ప్రపంచ వాణిజ్య సంస్థ
C) ప్రపంచ వైద్య సంస్థ
D) ప్రపంచ ఆరోగ్య సంస్థ

**22.** కిందివాటిలో ఏ రెండు సంఘటనలు 1918లో జరిగాయి? ( )

1) మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం
2) మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు
3) రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం
4) బ్రిటన్‌లో మహిళలకు ఓటుహక్కు

A) 1, 3  B) 2, 3  C) 2, 4  D) 1, 4

**23.** రష్యాలో బోల్షివిక్ ప్రభుత్వ ఏ చర్యను మీరు ప్రశంసిస్తారు? ( )

A) పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించడం
B) కార్మిక సంఘాలను రద్దుపరచడం
C) బ్యాంకుల జాతీయీకరణ – భూపంపిణీ
D) అన్నీ

**24.** హిట్లర్ ఏర్పాటు చేసిన రహస్య పోలీసు బృందం ( )

A) స్టార్మ్ ట్రూపర్స్
B) గెస్టాపో
C) స్మార్ట్ పోలీసు
D) సూపర్ పోలీసు

**25.** నైజీరియా యువ ఉద్యమాన్ని స్థాపించినవారు ( )

A) నంది అజికివె  B) హెర్బర్ట్‌మకాలె  C) కెన్‌సారోవివా  D) హోచిమిన్

**26.** కిందివాటిని కాలక్రమంలో చూసి సరైనదాన్ని గుర్తించండి.

1) బొంబాయిలో నావికాదళాల తిరుగుబాటు
2) క్విట్ ఇండియా ఉద్యమం
3) ముస్లింలీగ్
4) రెండో ప్రపంచ యుద్ధం

A) 1, 2, 3, 4  B) 3, 4, 2, 1  C) 4, 3, 2, 1  D) 1, 3, 2, 4

**27.** వలసల ఏర్పాటులో అగ్రగామిగా ఉన్న దేశం ( )

A) అమెరికా  B) రష్యా  C) ఇంగ్లండ్  D) జర్మనీ

**28.** అమెరికా కింది ఏ నగరాలపై అణు బాంబులు వేసింది? ( )

A) టోక్యో, నాగసాకి
B) టోక్యో, హిరోషిమా
C) నాగసాకి, హిరోషిమా
D) ఏదీకాదు

**29.** ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యదేశాలు ( )

A) అమెరికా, రష్యా, చైనా, ఇంగ్లండ్, ఫ్రాన్స్
B) అమెరికా, రష్యా, చైనా, జర్మనీ, ఇటలీ
C) అమెరికా, రష్యా, చైనా, స్పెయిన్, ఫ్రాన్స్
D) అమెరికా, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లండ్, జర్మనీ

**30.** **యానిమల్ ఫాం** వ్యంగ నవలా రచయిత ( )

A) జె.ఎం. కీన్స్

B) జార్జ్ ఆర్వెల్

C) స్టాలిన్

D) కెన్ సారోవివా

**31.** రాయల్ నౌకాదళం సమ్మెకు సంబంధం లేని డిమాండ్ ( )

A) నాసిరకం ఆహారం పంపిణీపై నిరసన

B) బ్రిటిష్ అధికారుల ప్రవర్తన

C) భారత జాతీయ సైనికుల విడుదల

D) పదోన్నతుల కోసం డిమాండ్

**32.** గాంధీజీ లక్షణాల్లో నీకు నచ్చింది ( )

A) దేశమంతా తిరిగి సభలు నిర్వహించడం

B) అహింసా మార్గంలో బ్రిటిష్‌వారిని తరిమికొట్టడం

C) నూలు వడకడం

D) ఉప్పు సత్యాగ్రహం చేయడం

**33.** దేశ విభజన సమయంలో ఎవరికి ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురైంది? ( )

A) హిందువులకు

B) ముస్లింలకు

C) హిందువులు, ముస్లింలకు

D) హిందువులు, ముస్లింలు, ఆంగ్లేయులకు

www.eenadupratibha.net

www.eenadupratibha.net

# పార్టు - A జవాబులు

## సెక్షన్ – I

**1. వియత్నాంలో రైలు మార్గాలు, కాలువలను ఫ్రెంచివారు ఎందుకు అభివృద్ధి చేశారు?**

జ: వాణిజ్య సరుకుల రవాణా కోసం, సైనిక కేంద్రాలను తరలించడానికి, మొత్తం ప్రాంతాన్ని తమ అదుపులో పెట్టుకోవడానికి వియత్నాంలో రైలుమార్గాలు, కాలువలను ఫ్రెంచివారు అభివృద్ధి చేశారు.

**2. మహాత్మాగాంధీలో మీకు నచ్చిన ఏవైనా రెండు లక్షణాలను రాయండి.**

జ: ★ అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించడం.

★ స్వాతంత్ర్యోద్యమానికి పెద్దఎత్తున ప్రజల మద్దతును తీసుకురావడం గాంధీజీలో నాకు నచ్చిన లక్షణాలు.

**3. అమెరికా అంతటి బలమైన దేశాన్ని వియత్నాం లాంటి చిన్న దేశం ఎలా ఎదిరించగలిగింది?**

జ: ★ వియత్నాం ప్రజలకు దేశభక్తి, జాతీయతాభావం ఎక్కువ.

★ జాతీయతా భావంతో ప్రేరణ పొంది, భూ సంస్కరణలతో లబ్ధి పొందిన వియత్నాం పేద రైతాంగం అమెరికాను ఓడించడంలో కీలకపాత్ర పోషించింది. అందుకే వియత్నాం అమెరికాను ఓడించగలిగింది.

**4. 'రాచరిక భరణం' అనేది ఎవరికి ఇచ్చేవారు?**

జ: ★ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, భారత ప్రభుత్వం సంస్థానాలను స్వాధీనం చేసుకుంది.

★ సంస్థానాల రాచరిక కుటుంబాలకు వ్యక్తిగత ఖర్చులకు పెన్షన్ మంజూరు చేశారు. దీన్నే **రాచరిక భరణం** అనేవారు.

## సెక్షన్ – II

**5. కింది పట్టికను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

| | |
|---|---|
| ముస్లింలీగ్ పార్టీ ఏర్పాటు | 1906 |
| ముస్లింల ఆలోచనల్లో మార్పు | 1937 – 1947 |
| క్విట్ ఇండియా ఉద్యమం | 1942 |

a) 1937 – 1947 మధ్యకాలంలో ముస్లింల ఆలోచనలు ఎందుకు మారాయి?

జ: ముస్లింల పట్ల కాంగ్రెస్ సున్నితత్వంతో స్పందించడం లేదని ముస్లింల ఆలోచనలు మారాయి.

b) **క్విట్ ఇండియా** అంటే ఏమిటి?

జ: **భారతదేశం వదలి వెళ్లండి** అని అర్థం.

**6. మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే ఏం జరుగుతుందని మీరు అభిప్రాయపడుతున్నారు?**

జ: మూడో ప్రపంచయుద్ధం సంభవిస్తే జరిగే నష్టం మేధావుల అంచనాలకు కూడా అందనిది.

★ రెండు ప్రపంచ యుద్ధాల వల్ల మరణించిన వారి కంటే ఎన్నో రెట్లు ఎక్కువ జనాభా మరణించవచ్చు. గాయపడవచ్చు.

★ కొన్ని దేశాలు తుడిచిపెట్టుకుపోవచ్చు.

★ విపరీతమైన ఆస్తి నష్టం జరిగి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుంది.

★ నెగ్గిన, ఓడిన దేశాలన్నీ విపరీతంగా నష్టపోతాయి.

★ భూఉపరితలం చాలావరకు నిస్సారమవుతుంది.

**7. 20వ శతాబ్ద కాలంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలేవి? వాటివల్ల చైనాలో సంభవించిన సామాజిక ఆర్థిక మార్పుల గురించి రాయండి.**

జ: 20వ శతాబ్ద కాలంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలు – గుయోమిండాంగ్ (జాతీయ ప్రజాపార్టీ), చైనా కమ్యూనిస్టు పార్టీ (C.C.P.)

**సామాజిక, ఆర్థిక మార్పులు:**

★ సన్–యెట్–సేన్ జాతీయవాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే మూడు సిద్ధాంతాలను ప్రవేశపెట్టాడు.

★ యుద్ధ పౌరులు అని పిలిచే సైనిక శక్తి, స్థానిక నాయకులను నియంత్రించింది.

★ కొత్త వివాహ చట్టం తీసుకొచ్చారు.

★ భూ సంస్కరణలను అమలు చేశారు.

★ తిండి, దుస్తులు, ఇల్లు, రవాణా అనే నాలుగు ప్రధాన అవసరాలని గుర్తించారు.

**8. 'ఐక్యరాజ్యసమితి' ఏర్పాటు అభినందనీయమేనా? మీరు ఎందుకు అభినందించాలనుకుంటున్నారో వివరించండి.**

జ: ★ ఐక్యరాజ్యసమితి ఏర్పాటు అభినందనీయమే. ఎందుకంటే...

★ ఇది నాలుగు సిద్ధాంతాల ఆధారంగా ఏర్పడిన ప్రపంచ ప్రభుత్వం లాంటిది.

★ ప్రపంచంలో శాంతిని నెలకొల్పడం, మానవహక్కులను కాపాడటం, అంతర్జాతీయ చట్టాలను గౌరవించడం, సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం లాంటి సిద్ధాంతాలతో ప్రపంచ శాంతి కోసం కృషి చేయడం వల్ల ఐక్యరాజ్యసమితి ఏర్పాటు అభినందనీయమే.

**9. కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**a)** జపాన్ నియంత్రలో లేని ఏవైనా రెండు దేశాలను పేర్కొనండి.

జ: యు.ఎస్.ఎస్.ఆర్., ఇండియా, చైనా, మంగోలియా, నేపాల్, టిబెట్, భూటాన్, న్యూజిలాండ్ జపాన్ నియంత్రణలో లేని దేశాలు.

**b)** జపాన్ నియంత్రణలో ఉండి ఆ దేశానికి దక్షిణాన ఉన్న రెండు ప్రాంతాలను రాయండి.

జ: జపాన్ నియంత్రణలో ఉండి, ఆ దేశానికి దక్షిణ వైపున ఉన్న ప్రాంతాలు తైవాన్, ఫిలిప్పైన్ దీవులు.

## సెక్షన్ – III

**10. కార్మికులు, రైతుల తీవ్ర అసంతృప్తి నుంచి పుట్టిందే రష్యాలోని సోషలిస్టు విప్లవం. ఈ విప్లవం తర్వాత రష్యాలోని కార్మికులు, రైతుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పులు సంభవించాయి? ఈ దిశగా స్టాలిన్ చేసిన కృషిని వివరించండి.**

జ: తాత్కాలిక ప్రభుత్వం నుంచి 1917 అక్టోబరు – నవంబరులలో బోల్షివిక్కుల నాయకత్వంలోని సోవియట్‌లు అధికారాన్ని చేజిక్కించుకుని యుద్ధానికి అంతం పలకడానికి, భూమిని పునఃపంపిణీ చేయడానికి వెంటనే చర్యలు చేపట్టారు.

**విప్లవం తర్వాత కార్మికులు, రైతుల స్థితిగతుల్లో వచ్చిన మార్పులు:**

★ సైనికులు, కార్మికులు, గ్రామీణ ప్రాంత ప్రజలు సోవియట్‌లు (సంఘాలు)గా ఏర్పడ్డారు.

★ షరతులులేని శాంతిని నెలకొల్పడానికి కృషి చేశారు.

★ భూమినంతటినీ జాతీయం చేసి దానికి రైతులకు పంచి పెట్టడానికి వెంటనే చర్యలు చేపట్టారు.

★ ధరల నియంత్రణకు పాటుపడ్డారు.

★ అన్ని కర్మాగారాలు, బ్యాంకులను జాతీయం చేశారు.

**స్టాలిన్ చేసిన కృషి:**

★ 1928లో పంచవర్ష ప్రణాళికలను ఏర్పాటు చేశాడు.

★ వ్యవసాయ భూములను ఏకీకరణచేసి, వాటిని ఉమ్మడి క్షేత్రాలుగా మార్చి వ్యవసాయం చేయించాడు. దీనివల్ల మొదట్లో వ్యవసాయ ఉత్పత్తి తగ్గినా, తర్వాత అది పెరిగి, అంతకు ముందెన్నడూ లేని స్థాయికి చేరుకుంది.

★ పరిశ్రమలన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉంచాడు.

★ పారిశ్రామిక ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్మేలా చేశాడు.

**లేదా**

**చరిత్రకారుడైన ఎరిక్ హాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగం అన్నాడు. అతడు ఎందుకు అలా అన్నాడో వివరించండి.**

జ: 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా చెప్పిన చరిత్రకారుడు **ఎరిక్ హాబ్స్ బామ్** మాటలు యథార్థమనిపిస్తాయి. ఇలాంటి సంచలనాలు ఏ శతాబ్దంలోనూ జరగలేదంటే అతిశయోక్తి కాదేమో.

**ఎరిక్ హాబ్స్ బామ్ అలా అనడానికి కారణాలివి:**

★ ప్రపంచంలోని ఇతర ప్రజల పట్ల ద్వేషం కలిగి అధికార మదంతో విర్రవీగుతున్న ఫాసిస్టుల గర్వం అణచడానికి ప్రజల్లో ప్రజాస్వామిక ఆకాంక్షలు చిగురించాయి.

★ అక్షరాస్యత, ఆరోగ్య సదుపాయాలు, మానవుడి సగటు జీవితకాలం పెరిగాయి.

★ వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించే సినిమాల లాంటి కొత్త కళలు ఆవిర్భవించాయి.

★ విజ్ఞాన శాస్త్రపరంగా పరమాణువు జీవుల రహస్యాన్ని ఛేదించారు.

★ 1918లో మహిళలకు ఓటు హక్కు లభించింది.

★ వందకు పైగా దేశాలు స్వాతంత్ర్యం పొందాయి.

★ రాజకీయ స్వేచ్ఛలతో ఉదారవాద, ప్రజాస్వామ్యాలు, పెట్టుబడిదారీ ఆర్థిక విధానం నిర్మాణానికి ప్రయత్నాలు కొనసాగాయి.

★ ఇవన్నీ చూస్తుంటే నిజంగా 20వ శతాబ్దం తీవ్ర సంచలనాల యుగమనిపిస్తుంది.

**11. ముస్లింమత పాకిస్థాన్ ఏర్పాటు కావడంతో చాలామంది ప్రజల ముందు ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురైంది. కొత్తగా గీసిన సరిహద్దురేఖకు ఒకవైపున ఉన్న హిందువుల్లో అభద్రతాభావం ఏర్పడి వలస వెళ్లడం తప్పనిసరి అయ్యింది. ఈ కొత్త సరిహద్దు రేఖకు ఆవలి వైపున ఉన్న ముస్లింలలో కూడా ఇదే పరిస్థితి.**

**ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో వ్యాఖ్యానించండి.**

జ: 1906లో ఏర్పడిన ముస్లింలీగ్‌కు 1930 వరకు ప్రజల మద్దతు పెద్దగా లేదు. ఆ తర్వాత ముస్లింల ఆలోచనల్లో మార్పు వచ్చింది.

★ ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పాలనకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న భావన చాలామందిలో ఏర్పడింది.

★ **సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ హమారా** కవిత రాసిన ఉర్దూకవి మహ్మద్ ఇక్బాల్ 1930లో ముస్లింలీగ్‌కు అధ్యక్షోపన్యాసం చేస్తూ **వాయవ్య ముస్లిం రాష్ట్ర** ఆవశ్యకత గురించి మాట్లాడారు.

★ కేంబ్రిడ్జ్‌లో చదువుతున్న పంజాబ్ ముస్లిం విద్యార్థి **చౌదరీ రెహ్మత్ అలీ** ముస్లిం వర్గానికి ప్రత్యేక జాతీయ ప్రతిపత్తి కల్పించాలనే అభిప్రాయంతో **పాకిస్థాన్** అనే పదానికి రూపకల్పన చేశాడు.

★ 1940, మార్చి 23న ఉపఖండంలో ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాల్లో కొంత స్వయం ప్రతిపత్తిని కోరుతూ ముస్లింలీగ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

★ బ్రిటన్ అనుసరించిన **విభజించి – పాలించు** విధానం ముస్లింలీగ్ బలపడేలా చేసింది.

★ చివరకు 15 ఆగస్టు, 1947న రెండు దేశాలు విడిపోవడం, ఈ పరిస్థితులు ఏర్పడటం జరిగింది.

**లేదా**

నైజర్ డెల్టాలో 1950లో చమురును కనుక్కున్నారు. ప్రస్తుతం ఇది నైజీరియాకు ముఖ్యమైన వనరు. చమురు బావుల్లో అనేకం బహుళజాతి సంస్థల ఆధీనంలో ఉన్నాయి. ఇవి చమురుని వెలికితీసి తమ లాభాల్లో కొంత శాతాన్ని సైనిక పాలకులతో పంచుకున్నాయి. విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికితీయడం వల్ల ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయి.

ప్రశ్న: నైజీరియాలో చమురు వెలికితీయడం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయండి.

జ: ఏ దేశమైనా దానికి దొరికే సహజ వనరులను సక్రమంగా వినియోగించుకోకపోతే ఆ దేశంలోని పర్యావరణానికి విపరీతమైన నష్టం సంభవిస్తుంది. ఇదే పరిస్థితి నైజీరియాకు ఉత్పన్నమైంది.

**చమురును వెలికి తీయడం వల్ల నైజీరియా పర్యావరణానికి కింది నష్టాలు కలుగుతున్నాయి.**

★ నైజీరియా తీరప్రాంతంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి.

★ చమురు బావుల నుంచి సముద్రపు నీటిలో కలిసే చమురు వల్ల ఇక్కడి జీవావరణ వ్యవస్థ ప్రభావితమయ్యింది.

★ మడ అడవులు చమురుకు తట్టుకోలేవు. ఈ చమురు నేలలోకి ఇంకి ప్రతి సంవత్సరం ముంపునకు గురైనప్పుడు తిరిగి నీటి పైకి రావడం వల్ల చాలా విస్తీర్ణంలో మడ అడవులు అంతరించిపోయాయి.

★ ఈ చమురు వల్ల నేలలు, భూగర్భజలాలు కలుషితమై పంటలు నాశనమవుతున్నాయి.

★ తాగునీరు కూడా తరచూ కలుషితమవుతుంది.

★ తాగునీరు కలుషితం కావడంతో ఆరోగ్యంపై వెంటనే ప్రభావం కనపడకపోయినప్పటికీ, దీర్ఘకాలంలో క్యాన్సర్ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు.

★ సముద్ర జలాల్లో చమురు ఊటలు చాలా ఎక్కువగా ఉండి, తీరప్రాంత పర్యావరణం ప్రభావితమై స్థానికంగా చేపల ఉత్పత్తి పడిపోతుంది.

**12.** కింది కాలపట్టికను చదివి ప్రశ్నలకు జవాబులివ్వండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యాంగ ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

a) రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

జ: 1939, సెప్టెంబరు 1న డాంజింగ్ రేవును జర్మనీకి అప్పగించడానికి పోలాండ్ నిరాకరించింది. ఆ వెంటనే పోలెండ్‌పై జర్మనీ దండెత్తడంతో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ఇదే తక్షణ కారణం.

b) U.S.S.R. ను విశదీకరించండి.

జ: **యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్.**

c) నాజీలు చేపట్టిన మానవ మారణ హోమంలో యూదులు కాకుండా ఇంకా ఎవరెవరు బలయ్యారు?

జ: జిప్సీలు, పోలిష్ పౌరులు, స్వలింగ సంపర్కులు, అనేక పార్టీల రాజకీయ ప్రత్యర్థులు, వివిధ మతవిశ్వాసాల ప్రజలు నాజీల మారణహోమంలో బలయ్యారు.

d) అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలో ఎప్పుడు చేరింది?

జ: అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలో డిసెంబరు 8, 1941లో చేరింది.

లేదా

ప్రశ్న: కింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ఆయుధ పోటీ**




**1880 – 1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగేరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు, లండన్, 1978)**

a) పై కమ్మీ చిత్రం (Bar Graph)లోని సమాచారాన్ని పట్టిక రూపంలోకి మార్చండి.

జ:

| ఆయుధ పోటీ | |
|---|---|
| సంవత్సరం | సైనిక ఖర్చు (మిలియన్ పౌండ్లలో) |
| 1880 | 132 |
| 1890 | 158 |
| 1900 | 205 |
| 1910 | 288 |
| 1914 | 397 |

b) 1880 నుంచి 1914 వరకు సైనిక ఖర్చును 300% పైగా పెంచుకున్న ఆరు ప్రధాన దేశాల పేర్లు రాయండి.

జ: జర్మనీ, ఆస్ట్రియా – హంగేరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌లు సైనిక ఖర్చును పెంచాయి.

c) పారిశ్రామికీకరణకు, ఆయుధ పోటీకి ఉన్న సంబంధం ఏమిటి?

జ: ఆయుధాలను ఉత్పత్తిచేసే పెద్ద పారిశ్రామిక సంస్థలు ఆవిర్భవించి దౌత్య సమస్యల పరిష్కారానికి యుద్ధాన్ని ఉపయోగించడాన్ని ఇవి ప్రోత్సహించాయి. దీంతో ఆయుధ పోటీ పెరిగింది. ఇదే పారిశ్రామికీకరణకు, ఆయుధ పోటీకి ఉన్న సంబంధం.

www.eenadupratibha.net

**13.** కింది పేరాను చదివి మీకిచ్చిన ప్రపంచ పటంలో పేరాలో పేర్కొన్న దేశాలను గుర్తించండి.

మొదటి ప్రపంచయుద్ధం 1914లో మొదలైంది. తూర్పున జపాను, చైనా నుంచి పడమర అమెరికా వరకు దాదాపు అన్ని దేశాలు దీంట్లో పాల్గొనడంతో అది నిజంగా ప్రపంచ యుద్ధం అయ్యింది. 1918లో జర్మనీ దాని మిత్ర దేశాల ఓటమితో యుద్ధం ముగిసింది.




www.eenadupratibha.net

లేదా

కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

1. ప్రపంచంలో అతిపెద్ద దీవుల సముదాయం
2. జపాన్‌లో ఉన్న మహాసముద్రం
3. హౌసా – పులాని, యొరుబా, ఈబో జాతులున్న దేశం
4. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఉన్న నగరం

**జ:**

1. ప్రపంచంలో అతిపెద్ద దీవుల సముదాయం – ఇండోనేషియా
2. జపాన్‌లో ఉన్న మహాసముద్రం – పసిఫిక్ మహాసముద్రం
3. హౌసా – పులాని, యొరుబా, ఈబో జాతులున్న దేశం – నైజీరియా
4. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఉన్న నగరం – న్యూయార్క్




## పార్టు - B జవాబులు

### సెక్షన్ – IV

14-D; 15-C; 16-A; 17-B; 18-D; 19-C; 20-A; 21-D; 22-C; 23-C; 24-B; 25-A; 26-B; 27-C; 28-C; 29-A; 30-B; 31-D; 32-B; 33-C.

రచయిత: బొమ్మిడి నారాయణరావు